క్లుప్తంగా

గిరిజన బిడ్డకు డాక్టరేట్



డాక్టరేట్ పట్టాతో రాజు

డిండి : మండల పరిధిలోని జేపీ తండాకు చెందిన ఎస్. రాజు ఉత్తర ప్రదేశ్‌లోని మోనాడ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందాడు. రాజు 'భారతీయ మార్కెట్ మరియు భారతీయ ఆర్థిక సంస్థల్లో ఆర్థిక అభివృద్ధి యొక్క వ్యూహాత్మక విశ్లేషణ' అనే అంశంపై ప్రొఫెసర్ అశుమాన్ శర్మ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పొందాడు. దీంతో నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న రాజుకు డాక్టరేట్ రావడం పై శుక్రవారం తండావాసులు, ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అతడికి అభినందనలు తెలిపారు.

విద్యుత్ ఏఈగా బాలునాయక్



త్రిపురారం : మండల విద్యుత్ ఏఈగా ఆడావత్ బాలు నాయక్ స్థానిక విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. త్రిపురారం ఏఈగా విధులు నిర్వహించిన రవీందర్ రెడ్డి మిర్యాలగూడకు బదిలీకాగా హాలియ ఏఈగా పని చేస్తున్న బాలు నాయక్ ఇక్కడికి ఏఈగా వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఏఈ బాలు నాయక్‌ను ఎస్టీ యూనియన్‌తో పాటు, పలు విద్యుత్ యూనియన్ సంఘాల నాయకులు శాలువా కప్పి సన్మానించారు.

బాధితులను ఆదుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : నేరేడుచర్ల మండలం బొడలదిన్న గ్రామంలో పిడుగు పడి 39గొర్రెలు మృతి చెందాయని, ఆ బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల, మేకల పెంపకందారుల సహకార సంఘం జిల్లా కార్యదర్శి ఉరిబండి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ఆకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కారణంగా బోడలదిన్నె శివారులో పొలాల వద్ద గొర్రెలను మేపుతుండగా గ్రామానికి చెందిన మల్లెపూల లింగయ్య, యాలకాని అంజనేయులులకు చెందిన 300 గొర్రెలు ఉండగా వాటిలో పిడుగు పడి 39 గొర్రెలు మృతి చెందడంతో సుమారు రూ.6లక్షల వరకు నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం వెంటనే ఆయా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

ఎంఈఓకు సన్మానం



ఎంఈఓను సన్మానిస్తున్న నాయకులు

పెద్దవూర: మండల కేంద్రంలో ఎనిమిదేళ్లుగా గెజిటెడ్ హెడ్మాస్టర్‌గా విధులు నిర్వర్తించి తిరుమలగిరి సాగర్‌కు మండల విద్యాధికారిగా వెళ్లిన కొనమంచిలి శ్రీనివాస్‌ను శుక్రవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వడ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దండ వీరారెడ్డి, మహేష్, నాయకులు మేదరి దేవేందర్, పాపిరెడ్డి, లక్ష్మీప్రభ, దుర్గాప్రసాద్, హిమవంతరెడ్డి, జార్జీ పాల్గొన్నారు.

ఏకపక్షంగా ఇందిరమ్మ కమిటీలు

- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

చందంపేట : ఇందిరమ్మ కమిటీలు ఏకపక్షంగా ఏర్పాటు చేశారని ఆరోపిస్తూ మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జర్పుల లోక్యా నాయక్ శుక్రవారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలను రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేయాల్సి ఉందని, గ్రామ అభివృద్ధిని కోరుకునే వారికి అవకాశం కల్పించాల్సి ఉంటుందన్నారు. కాని అధికార పార్టీ వారికి అనుకూలమైన వారితో కమిటీలను ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఆయన వెంట మాజి ఎంపీటీసీ బాలవర్ధిరాజు, తరి గోవర్ధన్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

చింతపల్లి : స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని కుర్మపల్లి గ్రామశాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రజలు మతం పేరుతో రెచ్చగొడుతూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కూర్మపల్లి ఒకటో గ్రామ కార్యదర్శిగా పోలేజి బ్రహ్మచారి కురుమ పల్లి రెండో కార్యదర్శిగా చలి చీమల కోటేష్‌సాయి, కార్యదర్శి దండేకర్ ఈశ్వర్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండ్ల రాములు మండల కమిటీ సభ్యులు వెంకటయ్య , విటల్, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

అసంపూర్తిగా 'మన ఊరు-మన బడి'

- బిల్లులు రాక పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్లు
- సరిపడా గదులు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- పనులు ప్రారంభించేలా చూడాలని కోరుతున్న తల్లిదండ్రులు



గుర్రంపోడులో అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం



కట్టవారిగూడెంలో స్లాబ్ దశలో నిలిచిన పాఠశాల అదనపు గదుల నిర్మాణం

గుర్రంపోడు : ప్రభుత్వ పాఠశాలలను సకల హంగులతో తీర్చిదిద్దాలని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మన ఊరు - మనబడి పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకంలో శిథిలావస్థకు చేరిన భవనాల స్థానం కొత్తవి నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగానే మండలం కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు కూడా ఈ పథకం మంజూరైంది. పాఠశాలలో నెలకొన్న గదుల కొరత తీవ్ర సమస్యంగా మారింది. ఆ పథకం కింద శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం తొలగించి నూతన నిర్మాణానికి రూ.5లక్ష మంజూరయ్యాయి. దీంతో గతేడాది పనులు ప్రారంభించగా స్లాబ్ స్థాయిలోనే పనులు నిలిచిపోయాయి. కాంట్రాక్టర్‌కు బిల్లులు రాకపోవడంతో పనులు ముందుకు సాగలేదు. ప్రభుత్వం మారడంతో గత ప్రభుత్వం చేపట్టిప ×మన ఊరు మన బడి పనులు₹ నిలిచిపోయాయి. చేసిన పనులకు కంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు కూడా అందక అధికారులు చుట్టూ తిరుగుతున్నారు. మరోవైపు అమ్మ ఆదర్శపాఠశాలల క్రింద పలు పాఠశాలలకు మౌలిక వసతులను కల్పిస్తున్నా మన ఊరు మన బడి క్రింద చేపట్టిన పనులను మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం పాఠశాలలోని 40మంది విద్యార్థులకు గాలి, వెలుతురు లేని గదిలో బోధన కష్టతరంగా మారింది. భవన నిర్మాణాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

పలు పాఠశాలల్లో నిలిచిన పనులు

మండలంలోని కట్టవారిగూడెం పాఠశాలలో శిథిలావస్థకు చేరిన తరగతి గదిని తొలగించి మన ఊరు మన బడి క్రింద నూతన భవన నిర్మాణాన్ని చేపట్టారు. స్లాబ్ వేయగా గోడలు నిర్మించాల్సి ఉంది. పాఠశాల యాజమాన్య కమిటీకి కేవలం రూ.70వేల బిల్లు మాత్రమే చెల్లించగా మరో పది లక్షల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. టాయిలెట్లు, మంచినీటి సౌకర్యం తదితర నిర్మాణాలకు సంబంధించి బిల్లులు రావల్సి ఉంది. చామలేడు పాఠశాలలో రెండు తరగతి గదుల మరమ్మతులకు సంబంధించి బిల్లుల కోసం రెండేళ్లుగా ఎదురుచూపులు తప్పడం లేదు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద కొత్తగా పాఠశాలలకు నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపడుతున్నా గత ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మన బడి పథకం క్రింద బిల్లులు మాత్రం అందించడం లేదు.

రెండేళ్లుగా బిల్లుల కోసం చూస్తున్న



చామలేడు ప్రాథమిక పాఠశాలలో బిల్లులు వెంట వెంటనే ఇప్పిస్తామని అప్పటి అధికారులు చెప్పడంతో పనులు చేశాం. అప్పులు చేసి పనులు చేశా. ఐదు లక్షల బిల్లు రావాల్సి ఉంది. అధికారుల చుట్టూ తిరుగుతున్నా బిల్లులు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పడం లేదు.

– దోటి శంకర్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్, చామలేడు

రూ.10లక్షలు అప్పు చేశా



పాఠశాలలో భవన నిర్మాణం, ఇతర మౌలిక వసతులకు రూ. 10లక్షలు అప్పు చేసి నిర్మాణ పనులు స్లాబ్ స్థాయి వరకు చేశా. ఏడాదిన్నరగా బిల్లు రావడం లేదు. ఎంబీ రికార్డు జరిగినా బిల్లు ఇవ్వకపోవడం శోచనీయం. 'మన ఊరు మన బడి' కింద చేసిన పనులకు బిల్లులు వెంటనే ఇప్పించాలి.

– చాడ చక్రవర్తి, మాజీ సర్పంచ్

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ : పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో ప్రతి పేదోడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, అర్హులైన వారికి పాస్ పుస్తకాలు అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జవహర్‌లాల్, ఎంపీడీఓ మూర్తి, ఆయా శాఖల అధికారులతోపాటు సీపీఎం నాయకులు పాపానాయక్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను విశ్వసించవద్దు



అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణరెడ్డి

వేములపల్లి : మూఢనమ్మకాలను విశ్వసించవద్దని డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ వి. సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని శెట్టిపాలెం, ఇటిక్యాల గ్రామాల్లో కొంతకాలంగా జరిగిన మరణాలపై నెలకొన్న మూఢనమ్మకంతో గ్రామస్తులు ఒక రోజంతా ఖాళీ చేసి వెళ్లడంతో ఆయన హెల్త్‌టీంతో కలిసి గ్రామాన్ని శుక్రవారం సందర్శించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణాలు కేవలం యాదృచ్ఛికంగా జరుగుతాయని, వాటికి ఎటువంటి మూఢ నమ్మకాలను ఆపాదించవద్దన్నారు. గుండెజబ్బులతో, రోడ్డు ప్రమాదాలతో, వృద్ధాప్యంతో, జీవన శైలిలో మార్పుల వల్ల మరణాలు సంభవిస్తుంటాయని, అంతేగా కీడు జరిగిందని ఊరిని వదిలి వెళ్తే మంచి జరుగుతుందని నమ్మడం సరైందికాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య పబ్లిక్ హెల్త్ నర్స్ భాగ్యలక్ష్మీ, సూపర్‌వైజర్ శాంతమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ అరుణ, ఏఎన్ఎం జయమ్మ, ఆశాలు ఝాన్సీ, నాగమ్మ, శైలజ, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



పెద్దవూర : పెద్దగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో మాట్లాడుతున్న వీరారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : ఉపాధ్యాయులందరూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరుగా నమోదు చేసుకోవాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు డీవీఎస్ ఫణికుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల్లో టీచర్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ అర్బన్, మండల అధ్యక్ష, కార్యదర్శులు రామిరెడ్డి, సైదిరెడ్డి, నాయకులు ధర్మనాయక్, గోపినాయక్, యాదగిరిరెడ్డి, దస్తగిరి, సుదర్శన్‌రెడ్డి, రమణాచారి, నాగలత, సత్తయ్య, హబీబా, శ్రీనివాస్, వినోద, జ్యోతి పాల్గొన్నారు.

పెద్దవూర : త్వరలో జరగనున్న ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు ఉపాధ్యాయులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు దండ వీరారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ సమావేశంలో పాఠశాల జీహెచ్ఎం నారాయణరెడ్డి, పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి మహేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వడ్లపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, దేవేందర్, పాపిరెడ్డి, మారం రవీందర్, దుర్గాప్రసాద్, రహీం పాల్గొన్నారు.

బస్సులు ఆపాలని డీఎంకు వినతి



డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : బస్సులను అన్ని స్టేజీల వద్ద నిలుపదల చేయాలని కోరుతూ శుక్రవారం మిర్యాగూడ డిపో మేనేజర్ రాంమోహన్‌రెడ్డికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్‌నాయక్, కుర్ర సైదానాయక్‌లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు బస్సు స్టేజీల వద్ద నిలబడితే బస్సులను ఆపకుండా వెళ్తున్నాయని, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు సమయపాలన పాటించకపోవడంతో ఒక తరగతిని కోల్పోవాల్సి వస్తుందన్నారు. అదే విధంగా అవంతిపురం బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులు కళాశాలలకు రావాలంటే బస్సు డ్రైవర్లు బస్సులు ఆపకుండా వెళ్తున్నారన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో దామరచర్ల మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి వీరన్న, సూర్య, అఖిల్, కిరణ్, నగేష్, ఉపేందర్, స్వామి తదితరులున్నారు.

కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న మోదీ సర్కార్



మాట్లాడుతున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

మిర్యాలగూడ : సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జప్తివీరప్పగూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నల్లధనాన్ని బయటకు తీసుకొచ్చి ప్రజల అకౌంట్లలో రూ.15లక్షలు వేస్తానని చెప్పిన హామీ ఏమైందన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలను అరికట్టడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందన్నారు. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు. కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని, మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య వైషమ్యాలను పెంచుతుందన్నారు. జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రా హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, గోవిందరెడ్డి, రామకృష్ణ, వెంకన్న, సైదమ్మ, బాబు, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



అడవిదేవులపల్లి : ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారి సరిత



పెద్దవూర : ఫర్టిలైజర్ దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ సందీప్



చింతపల్లిలో..

అడవిదేవులపల్లి : ఎరువులు, మందుల దుకాణాదారులు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారిని సరిత హెచ్చరించారు. శుక్రవార మండల కేంద్రంలోని పలు ఎరువులు, మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మందులు, ఎరువులు నిల్వలు, బిల్లు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పురుగుల మందుల క్రయ, విక్రయాలు జరపాలని, రైతులు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని దుకాణాదారులను ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు పాటించకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

చింతపల్లి : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కుర్మేడ్, వింజమూరు, మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల దుకాణాల యజమాని ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. రైతులకు అందించే విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు. ఎరువుల దుకాణాలలో ధరల పట్టికను ప్రదర్శించాలన్నారు. నకిలీ విత్తనాల బెడద లేకుండా ఎప్పటికప్పుడు దుకాణాలను తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ఫర్టిలైజర్ షాపులు ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక ధరలకు విక్రయించిన, నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయించిన చర్యలు తప్పవన్నారు.

స్టాక్ వివరాలు నమోదు చేయాలి

పెద్దవూర: ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్ దుకాణాల్లో విధిగా స్టాక్ వివరాలు, ధరలను బోర్డుపై ప్రదర్శించాలని మండల వ్యవసాయ అధికారి కె.సందీప్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను పరిశీలించి మాట్లాడారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలని సూచించారు. పురుగు మందులు, ఎరువుల అమ్మకాలపై రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. యూరియా, కాంప్లెక్స్ ఎరువులను ఎమ్మార్పీ కంటే ఎక్కువకు విక్రయించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, డీలర్‌షిప్‌ను రద్దు చేస్తామన్నారు. ఆయన వెంట దుకాణదారులు కర్నాటి మునిరెడ్డి, నిమ్మల సాయిరెడ్డి, నారాయణ, సైదులు తదితరులు ఉన్నారు.

గర్భిణులు, బాలింతలకు పోషకాహారం తప్పనిసరి



చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న సూపర్ వైజర్ మల్లీశ్వరి

త్రిపురారం : గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మల్లీశ్వరి సూచించారు. శుక్రవారం ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్ట్ పరిధిలోని త్రిపురారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న పీఆర్‌టీయూ సంఘం నాయకులు

హాలియా : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డిని అనుముల మండల పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శాలువా పూలమాల కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు మంచికంటి మధు, చెన్ను వెంకట్‌రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి, మందా సైదులురావు గౌతమ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాంపాటి అరవింద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి నోవా, సైదిరెడ్డి, సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు లోక్‌నాథ్, విజయపాల్ రెడ్డి, విజయలక్ష్మి, నిర్మల ఉన్నారు. అలాగే చంద్రశేఖర్‌రెడ్డిని పెద్దవూర మండల పీఆర్‌టీయూ టీఎస్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర పీఆర్‌టీయూ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వీరారెడ్డి, మహేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, దేవేందర్, దుర్గాప్రసాద్, పాపిరెడ్డి ఉన్నారు.

పారిశ్రామిక రంగంగా వ్యవసాయాన్ని గుర్తించాలి

మిర్యాలగూడ : వ్యవసాయాన్ని పారిశ్రామిక రంగంగా గుర్తించాలని భారతీయ కిసాన్ సంఘం మండల అధ్యక్షుడు కొణతం లింగారెడ్డి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఆయన వినతిపత్రం సమర్పించారు. నవంబర్ 1 నుంచి డిసెంబర్ చివరి వరకు గ్రామ గ్రామాన 'నీ పయనమెటు' అనే కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. సేంద్రియ వ్యవసాయాన్ని చేసేలా రైతులను ప్రోత్సహించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని కోరారు. పెట్టుబడి ఖర్చులో 50శాతం అదనంగా కలిపి వ్యవసాయ ఉత్పత్తులకు ధర నిర్ణయించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసే విధంగా అనుమతి ఇచ్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, శీతల పానియాలను నిషేదించి పండ్లు, పాల రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరారు. అన్ని గ్రామాల్లో నిర్వహించే సదస్సులకు అనుమతి కోవాలని కోరారు.

నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టడంలో కేంద్రం విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న లింగానాయక్

మిర్యాలగూడ : పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టడంలో కేంద్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ దామరచర్ల మండల కార్యదర్శి ధీరావత్ లింగానాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ నియోజకవర్గానికి 4వేల ఇందిరమ్మ ఇళ్ల ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో అనేక మంది పేదలు మోసపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైన నియోజకవర్గానికి 4వేల ఇళ్లను కేటాయించి ఇల్లు లేని ప్రతి పేద వారికి అందించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ప్రజలకు ఉపాధి లేకుండా చేస్తుందన్నారు. రైతులు సాగు చేసిన వరి ధాన్యానికి మద్దతు ధర అందించాలన్నారు. వెంటనే ఐకేపీ కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాంత, రాములు, లక్ష్మయ్య, నాగయ్య, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు



వేములపల్లి : మిల్లులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న డీఎస్ఓ వెంకటేశ్వర్‌రావు

వేములపల్లి : రైతులు మిల్లుల వద్దకు తీసుకొచ్చిన ధాన్యాన్ని లేనిపోని సాకులతో తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇబ్బందులకు గురి చేస్తే ఆ మిల్లులపై చర్యలు తీసుకుంటామని డీఎస్ఓ వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామ శివారులోని మహాతేజ, లక్ష్మీ రైస్‌మిల్లుల్లో ధాన్యం కొనుగోళ్లను పరిశీలించి మాట్లాడారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యానికి మద్దతు ధర రూ.2320 చెల్లించాలన్నారు. రెండు, మూడు రోజుల్లో రైతు సంఘం నాయకులతో, మిల్లర్లతో, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోలుకు వేగవంతమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 375కేంద్రాలను గుర్తించగా ఇప్పటికే 185 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 7వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ కోటేశ్వరీ, ఎంపీడీఓ శారదాదేవి, మిల్లర్స్ అసోసియేట్ అధ్యక్షుడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, మిల్లర్లు బండారు కుశలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం : రైతులకు మద్దతు ధర దక్కాలనే ఉద్దేశంతో గ్రామాల్లో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ రిజిస్ట్రార్ మురళి అన్నారు. శుక్రవారం త్రిపురారం ప్రాథమిక సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో మండలంలోని బడాయి గడ్డ తండా గ్రామ పంచాయతీలో సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ధనావత్ జయరాం నాయక్, మండల వ్యవసాయాధికారి పార్వతి చౌహాన్, సీఈఓ నర్సయ్య, ఏఈఓ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ నర్సింహ పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉల్సాయిపాలెం, మొల్కచర్ల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి ప్రభుత్వం చెల్లిస్తున్న ధరలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్యాం, ఏపీఎం శేషయ్య, వ్యవసాయ అధికారిని సరిత, విజయకుమారీలతో పాటు పలువరు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మంచినీటి సహాయకుల శిక్షణ

కొండమల్లేపల్లి : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అంతర్గత మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుంచి కొనసాగుతున్న మంచినీటి సహాయకుల శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా పైప్‌లైన్ లీకేజీల రిపేర్లు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ మోటార్ల రిపేర్లు, చేతి పంపు మరమ్మతులు, తాగు నీటి నాణ్యతపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో కొండమల్లేపల్లి మండలం నుంచి 26 మంది, చింతపల్లి మండలం నుండి 14 మంది మంచినీటి సహాయకులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ డి.శాంతకుమారి, డిప్యూటి ఈఈ కె.నగేష్, ఎంపీడీఓ బాలరాజురెడ్డి, ఏఈలు శేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న మంచినీటి సహాయకులు

టీపీయూఎస్ మండల కమిటీ ఎన్నిక



ఎంఈఓ వెంకటయ్యను సన్మానిస్తున్న టీపీయూఎస్ నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) పెద్దఅడిశర్లపల్లి మండల కమిటీని శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న జింకల శ్రీను, కార్యదర్శిగా ఏడు కొండల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో నూతన మండల విద్యాధికారి వెంకటయ్యను సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కట్టిబోయిన శ్రీనివాసులు,కల్లాల సంతోష్‌రెడ్డి, సైదులు, అంజయ్య, అంకం శ్రీనివాస్,మోతిలాల్, వెంకట్‌రెడ్డి, రేణుక, బాలకృష్ణ, తదితరులున్నారు.